జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | శనివారం 9 మే 2026 | సంపుటి : 16 సంచిక : 95 | పేజీలు : 8 వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528



# పెరిగేది కొండంత ఇచ్చేది గోరంత

## మారని బీడీ కార్మికుల బతుకులు... పెంచిన వేతనాల్లో కోతలు

## వర్ధిబీదీ పేరుతోశ్రమ దోపిడీ...

## వట్టించుకోని ప్రజాప్రతినిధులు

బీడీ కార్మికులు అంటేనే పోగచూరిన బతుకులు అనేది అందరికి తెలిసిన సత్యం. ఎన్నికల సమయంలో తప్పా బీడీ కార్మికులు మళ్లీ ఎప్పుడు రాజకీయ నాయకులకు, అధికారులకు గుర్తుకు రారు. లక్షల మంది తమ సమస్యలను పరిష్కారించాలని వినతులు ఇచ్చిన, ర్యాలీలు చేసిన ధర్నాలు చేసిన ఫలితం ఉండటం లేదు. వీడికేడు మంది బీడీ కంపెనీల యాజమాన్యలు దర్జాగా శ్రమదోపిడీ చేస్తున్న వట్టించుకునే నాథుడు లేదు. కార్మిక సంఘాలు నాయకులు ఉన్నప్పటికి కార్మికుల బతులుకు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. అయితే గురువారం హైదరాబాద్ లో బీడీ కంపెనీ యాజమాన్యలు, కార్మిక సంఘాల ప్రతినిధుల చర్చలు జరిపి కార్మికులకు వేతనాలు పెంచారు. ఈ వేతనాలు రెండు సంవత్సరాల పాటు అమలులో ఉంటాయి.

# రైతు కంట కన్నీరు పెట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## వడ్ల కొనుగోళ్లలో తీవ్ర జాప్యం



కల్లాల్లోనే కుప్పలు తెప్పలుగా పేరుకుపోయిన ధాన్యం రైస్ మిల్లర్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి.. క్వింటాల్‌కు 10 కిలోల తరుగు తీయడం దోపిడీ ముఖ్యమంత్రి వెంటనే సమీక్షా సమావేశం నిర్వహించి కొనుగోళ్లు వేగవంతం చేయాలి బషీరాబాద్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నేడు కమ్మర్‌పల్లి మండలంలోని బషీరాబాద్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించారు. నెల రోజులుగా ధాన్యం కొనుగోలు కాక కల్లాల్లోనే కుప్పలు తెప్పలుగా పేరుకుపోవడం, అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతుండటంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే గారు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కొనుగోళ్లపై నిర్లక్ష్య వైఖరి అవలంబించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మండిపడ్డారు. 125 లారీలకు సరిపడా ధాన్యం నిల్వ.. కొనుగోళ్లు మాత్రం నత్తనడకన బషీరాబాద్‌లోనే దాదాపు 125 లారీలకు సరిపడా ధాన్యం నెల రోజులుగా కొనుగోలు కోసం ఎదురుచూస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. వర్షాలు పడుతున్నప్పటికీ ప్రభుత్వం లారీలు, హమాలీలు, టార్పాలిన్ల వంటి కనీస సౌకర్యాలు కల్పించకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. "రైతులు రాత్రింబవళ్లు కల్లాల దగ్గరే కాపలా కాస్తూ ధాన్యం కాపాడుకునే పరిస్థితి రావడం దురదృష్టకరం.



# దిగుబడి మెండు.. నిబంధన దండు.

ఈ ఏడాది వేసవి కాలం రైతులకు తీపి కబురుతో పాటు చేదు అనుభవాన్ని మిగిల్చింది. ప్రకృతి కరుణించి, చీడపీడల బెడద లేకపోవడంతో పొలాలు పసిడి రంగు పులుముకున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా దిగుబడులు రావడంతో మురిసిపోతున్న రైతన్నకు, ప్రభుత్వ కొనుగోలు నిబంధనలు ఇప్పుడు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. దిగుబడి ఎక్కువ.. లిమిట్ తక్కువ... అన్న చందంగా మారిన తీరుపై అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రికార్డు స్థాయిలో దిగుబడులు.. సాధారణంగా వరి సాగులో ఎకరాకు 30 నుండి 32 క్వింటాళ్ల వరకు దిగుబడి రావడం పరిపాటి. కానీ, ఈ వేసంగిలో వాతావరణం అనుకూలించడంతో ఎకరాకు ఏకంగా 35 నుండి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోంది. వైరస్ ప్రభావం అసలే లేకపోవడంతో గింజ గట్టిపడి, నాణ్యమైన పంట చేతికొచ్చింది. కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని సంతోషించే లోపే, కొనుగోలు కేంద్రాల్లో పెట్టిన లిమిట్ రైతుల ఆశలపై నీళ్లు చల్లుతోంది.

**అడ్డంకిగా మారిన 32 క్వింటాళ్ల నిబంధన....**

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఒక ఎకరానికి కేవలం 32 క్వింటాళ్లను మాత్రమే సేకరించాలని నిబంధన విధించారు. దీనివల్ల ఎకరాకు అదనంగా పండిన 5 నుండి 8 క్వింటాళ్ల ధాన్యాన్ని ఏం చేసుకోవాలో తెలియక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మద్దతు ధర దక్కాలంటే ప్రభుత్వానికే అమ్మాలి, తీరా అక్కడికి వెళ్తే లిమిట్ దాటిందని వెనక్కి పంపుతున్నారు.

# మర్డర్ మిస్టరీని ఛేదించిన నందిపేట్ పోలీసులు




**(ప్రజాజ్యోతి - నందిపేట్)** నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాయాపూర్ గ్రామానికి చెందిన పుంటికూర ముత్యం అనుమానాస్పద మృతి కేసు (జతీ.చీశీ.81/2026)ను పోలీసులు ఛేదించారు. కుటుంబ ఆర్థిక ఇబ్బందులు, అలాగే మృతుడి అక్రమ సంబంధాల కారణంగానే హత్య జరిగినట్లు దర్యాప్తులో వెల్లడైంది. పోలీసుల వివరాల ప్రకారం, మృతుడి భార్య పుంటికూర లలిత (38) మరియు వారి కుమారుడు (జువెనైల్-17) కలిసి ఈ హత్యకు పాల్పడ్డారు. ఈ నెల 5న ముత్యం మద్యం సేవించి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో, లలిత చీర అంచుతో మెడ బిగించి హత్య చేయగా, కుమారుడు కాళ్లు పట్టుకొని సహకరించినట్లు విచారణలో ఒప్పుకున్నారని తెలిపారు. హత్య అనంతరం ఎవరికి అనుమానం రాకుండా మద్యం మత్తులో మంచం మీద నుంచి పడిపోయి మృతి చెందినట్లు చిత్రీకరించే ప్రయత్నం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే కుటుంబ సభ్యులకు అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం నిందితురాలు పుంటికూర లలితతో పాటు ఆమె కుమారుడిని కోర్టులో హాజరుపరిచారు. హత్యకు ఉపయోగించిన చీర ముక్క, చెద్దరి, కత్తెరను స్వాధీనం చేసుకున్నట్లు అర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి వెల్లడించారు.

# ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నిజామాబాద్, ప్రజాజ్యోతి, మే 08 :** ఈ నెల 13 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వీ.సీ హాల్ లో కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం సమీక్ష జరిపారు. ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 17,789 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షలకు 11,425 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 6364 మంది హాజరుకానున్నారని వివరించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 39 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షలు రెండు సెషన్లలో జరుగుతాయని, ప్రతీరోజు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఫస్టియర్ పరీక్షలు, తిరిగి సాయంత్రం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు సెకండియర్ పరీక్షలు కొనసాగుతాయని అన్నారు. వార్షిక పరీక్షల తరహాలోనే అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను కూడా సజావుగా, పకడ్బందీగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రతీ అంశాన్ని కూలంకషంగా పరిశీలిస్తూ తుది ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ముఖ్యంగా ప్రైవేటు సెంటర్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. పోలీస్, ఆర్టీసీ, రెవెన్యూ, పోస్టల్, మెడికల్ అండ్ హెల్త్ తదితర లైన్ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రశ్నపత్రాలను ఆయా రూట్ ల వారీగా పోలీసు బందోబస్తు మధ్య తీసుకెళ్లాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తు ఉండేలా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా రక్షిత మంచినీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని, తగినంత గాలి, వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లతో ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లను ఎగ్జామ్ సెంటర్లలో అందుబాటులో ఉంచాలని, మూడు పరికా కేంద్రాలకు కలుపుకుని ఒకటి చొప్పున 108 అంబులెన్స్ లను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షలు కొనసాగే సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. కాగా, పరీక్షలు ప్రారంభం అయ్యే నిర్ణీత సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు ఎలాంటి ఆందోనళకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయా పరీక్షా కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించాలని అన్నారు. కాపీయింగ్ ను నిరోధించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాలని అన్నారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్, నిజామాబాద్ ఏసీపీ బి.ప్రకాష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

## నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి
## మత్స్య ప్రగతి, ప్రణాళికలో పాల్గొన్న కలెక్టర్, మేయర్







**నిజామాబాద్, ప్రజాజ్యోతి, మే 08 :** అన్ని వర్గాల వారి అభ్యున్నతి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ, విరివిగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రైతు వారోత్సవాలను పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో శుక్రవారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మత్స్య ప్రగతి, ప్రణాళిక సమావేశం నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర మేయర్ ఉమారాణి తదితరులు విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. మత్స్య కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు, అమలవుతున్న పథకాలు, ఇప్పటివరకు ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందిన లబ్దిదారుల వివరాలను అధికారులు తెలియజేశారు. మత్స్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆన్నారు. మత్స్యకారులకు అనువుగా జిల్లాలో పుష్కలంగా జల వనరులు, చెరువులు ఉన్నాయని ఇక్కడి నుండే చేప పిల్లల పెంపకం చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కృషి చేస్తానని అన్నారు. మత్స్యకారులకే కాకుండా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కింద రూ.5 లక్షలు ప్రమాదవశాత్తు చనిపోతే అందజేయడం జరుగుతుందని, అందుకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ లో నిధులు కూడా కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. మత్స్యకారులకు పింఛన్ అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అదేవిధంగా అర్సపల్లి లో మత్స్యకారుల కోసం కేటాయించిన భూమి గతంలో కబ్జాకు గురైందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దానిని కాపాడటం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ భూమిని పూర్తి స్థాయిలో కాపాడే విధంగా జిల్లా అధికారుల చొరవ తో ప్రహరీ నిర్మాణం చేపట్టడం తో పాటు సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ,ఇదివరకు మత్స్య శాఖకు సంబంధించి కార్యక్రమాలు మొక్కుబడిగా జరిగేవని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ మత్స్య కార్మికుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకోవాలని, అప్పుడే అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగల్గుతారని సూచించారు. అర్సపల్లిలో గల ఎంతో విలువైన మత్స్య కార్మిక సంఘం స్థలం కబ్జాకు గురి కాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయించి, సీ.సీ కెమెరాలు పెట్టిస్తామని ప్రకటించారు. ఈ మేరకు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. కాగా, ఆయా సంఘాలకు ప్రభుత్వ పరంగా కేటాయించిన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా సంఘ బాధ్యులు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా హితవు పలికారు. ఉత్తమ పనితీరు కనబర్చిన మత్స్య కార్మిక సంఘాల సభ్యులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఏడీ ఆంజనేయ ప్రసాద్, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బుర్గుల్‌లో ఉచిత పశువైద్య శిబిరం

రైతులకు అవగాహన పశువులకు వైద్య పరీక్షలు





**గాంధారి, మే 08 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల పరిధిలోని బుర్గుల్ గ్రామంలో 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామ రైతుల నుంచి మంచి స్పందన లభించింది.ఈ సందర్భంగా పశువైద్యాధికారి వేణు ఆధ్వర్యంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గాలికుంటు వ్యాధితో పాటు సీజనల్ వ్యాధుల నివారణకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.అనంతరం పశువైద్యాధికారి వేణు మాట్లాడుతూ.. రైతుల ఆర్థికాభివృద్ధిలో పశుసంపద కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పశువుల సంరక్షణ, సరైన దాణా నిర్వహణ, వ్యాధి నిరోధక చర్యలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తే పాడి పరిశ్రమలో మెరుగైన లాభాలు పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రమేష్, తదితర వైద్య సిబ్బంది,ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, తదితరులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని తమ పశువులకు వైద్య సేవలు పొందారు.

## ఇందల్వాయి సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న గోవర్ధన్




**ఇందల్వాయి( ప్రజా జ్యోతి )** మే. 7 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామ వ్యవసాయ సహకార సంఘం ( సొసైటీ ) చైర్మన్ల పదవీకాలం ఇటీవల ముగియడంతో. హై కోర్ట్ తీర్పు మేరకు జిల్లాలోని అన్ని సొసైటీల చైర్మన్ లను డైరెక్టర్లను ఎన్నికలు జరిగే వరకు తిరిగి బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ క్రమంలో ఇందల్వాయి సొసైటీ చైర్మన్గా గోవర్ధన్ కు మరోసారి బాధితులు అప్పగించారు. ఇది ఇలా ఉండగా డైరెక్టర్ గా ఉన్న లోకాని గంగమ్మ అని ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన నేపథ్యంలో తన డైరెక్టర్ పదవికి రాజీనామా సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ గోపి మాట్లాడుతూ మరోసారి బాధితులు అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు రైతుల అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మారుతి డైరెక్టర్ దాస్ నామాల గంగాధర్ అరటి బాలయ్య గంగారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లవీన్ గౌడ్ సీఈవో శ్రీకాంత్ సిబ్బంది రవి కిషన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్యాడి సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మార్వో బాలయ్య



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి)** మే. 7 ఇందల్వాయి మండలంలోని వెంగలపాడు తాండ హంసన్ పల్లి లోలం ఎల్లారెడ్డిపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన డాడీ కొనుగోలు కేంద్రాలను ఎమ్మార్వో బాలయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి ధాన్యం కంట విధానం రైతులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో బాలయ్య మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్యాయంతో పనిచేయాలని సూచించారు. డాడీ సెంటర్లో ధాన్యాన్ని సీరియల్ ప్రకారం కాంటా చేయాలని. రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాన్స్పోర్ట్ సమస్యలు రాకుండా రైస్మిల్ల యజమానులతో మాట్లాడాలని ముందస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కేంద్రాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని ఎమ్మార్వో కోరారు వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఎమ్మార్వో అన్నారు తదనంతరం రైతులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని ఆయన కోరారు.

## ఎస్సీ ,మైనారిటీ యాక్షన్ ప్లాన్ 2026 లబ్ధిదారులు స్క్రీనింగ్ టెస్ట్ కు హాజరు కావాలి మండలఎంపీడీవో వెంకటేశ్వర్లులి

**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:** మండల ప్రజా పరిషత్ ఏర్గట్ల మండలానికి సంబంధించి ఎస్సీ యాక్షన్ ప్లాన్ - 2026, మైనార్టీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ 2026 కు సంబంధించిన అర్హత గల లబ్దిదారులను ఎంపిక చేయుటకు తేదీ 12.05.2026. ఉదయం 10:30 గం లకు రైతు వేదిక ఏర్గట్ల లో జాయింట్ స్క్రీనింగ్ టెస్ట్ కొరకు లబ్ధిదారులు హాజరు కావాలని మండల పరిషత్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో కోరారు. ఈ స్క్రీనింగ్ టెస్ట్ లో భాగంగా తేదీ 12.05.2026 ఉదయం 10:30 గం లకు అందరూ బ్యాంక్ మేనెజర్లు, కార్పొరేషన్ ప్రతినిధులు ,యం.పి.ఓ, తహసిల్దార్ ,పంచాయతీ కార్యదర్శులు, దరఖాస్తుదారులు ( దరఖాస్తు చేసిన పథకం నకు సంబందించి అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్స్ తో) తప్పని సరిగా హాజరు కావాలని ఆయన కోరారు. మండలంలోని అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాలకుసంబదించి ఎవరైతే అన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్నారో వారికి సమాచారం అందించాలని, దరఖాస్తు దారులు అందరు వారు దరఖాస్తు చేసుకున్న పథకానికి సంబందించి అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్స్ తో హాజరు కావాలని ఆయన తెలిపారు.

## ఉచిత పశు వైద్య శిబిరం



**ప్రజా జ్యోతి, ఏర్గట్ల:** ఏర్గట్ల మండలంలోని బట్టాపూర్ గ్రామంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి సంబంధిత ,సాధారణచికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, సాధారణ చికిత్స ,దూడలకు నట్టల నివారణ మందుల పంపిణి, ఉచిత గర్భధారణ, కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్స్, గడ్డి విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ భూషణవేని ప్రవీణ్, ఉప సర్పంచ్ మూడ్ దయానంద్ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధి కారి డాక్టర్. జి. రాజ్యలక్ష్మి, లైవ్ స్టాక్ అసిస్టెంట్ పి.నరేంధర్ , సిబ్బంది స్వప్న, మధుకర్, భూమరెడ్డి ,ప్రభాస్ పాల్గొన్నారు.

## మందర్నలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆనందం...

**ప్రజా జ్యోతి బోధన్.** మే. 8.. నిజాంబాద్ జిల్లా సాలూరు మండలం లో మందర్మన గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఏఎంసి చైర్మన్ శంకర్ ఎమ్మార్వో నవాజ్ హుస్సేన్ ఎండిఓ శ్రీనివాస్ ఇతర అధికారులు కలిసి ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. పేద ప్రజల సొంతింటి కలను సహకారం చేసి తమకు ఆత్మగౌరవాన్ని ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అభినందనలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు. దేవ్ భాయ్ శిరీష పూర్ణిమ కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మందర్న రవి సర్పంచ్ సావిత్రి గంగాధర్ హౌసింగ్ అధికారులు పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలలో భాగంగా రైతు వారోత్సవం



**ప్రజా జ్యోతి,బాల్కొండ మే,** 8 ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "రైతు వారం" కార్యక్రమం సందర్భంగా చిట్టాపూర్ గ్రామ పంచాయతీలో ప్రజాప్రతినిధులు మరియు రైతులతో కలిసి సాగునీటి వనరులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులకు సాగునీటి వినియోగం, నీటి సంరక్షణ మరియు వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై వివరించారు. అనంతరం ప్రజాప్రతినిధులతో కలిసి చిట్టాపూర్ గ్రామంలోని గోబర్ కుంటలో జరుగుతున్న పూడిక తొలగింపు పనులను పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి, వాటిని వేగవంతంగా మరియు నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## ఇందల్వాయి లో పశువైద్య శిబిరం పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు గోడలకు నటన నివారణ మందులు పంపిణీ



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )** మే. 7 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా 99 రోజుల కార్యక్రమంలో పశు సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతోపాటు దూడలకు నట్టల నివారణ మందు వేయించారు అదేవిధంగా పశు పోషణకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగ ప్రసాద్ మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంపునకు పశువుల సంరక్షణలో తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు ముఖ్యంగా ఎండాకాలంలో పశువులకు వడదెబ్బ తగలకుండా తగిన జార తీసుకోవాలని సూచించారు. పశువులకు సమయానికి పచ్చ గడ్డి త్రాగునీరు అందించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణంలో ఉంచాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లోకని గంగమని గంగారం సొసైటీ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ వీడిసి చైర్మన్ మహేందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ రైతులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ గృహ ప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



**ప్రజా జ్యోతి, బాల్కొండ మే** 8 బాల్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన ధోన్పాల్ శాంతబాయి, వినాయక్ నగర్ కాలానికి చెందిన న్యావనంది స్వప్న ఇద్దరు నూతనంగా నిర్మించుకున్న 2 ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్కొండ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ గౌడ్,పీసీసీ ఉపాధ్యక్షుడు చాట్ల నరేష్, పీసీసీ కార్యదర్శి మొహమ్మద్ యూనిస్, గ్రామ శాఖ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, యూత్ కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షుడు తౌట్ అరవింద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందారపు శ్రీనివాస్,పుప్పాల విద్యా సాగర్, వార్డు సభ్యులు పిట్ల దయాకర్, పుల్లయి నవీన్ కుమార్, నాయకులు ధోన్పాల్ సాయన్న,జక్క గంగారెడ్డి,మెట్టు అశోక్,రాజ్ కుమార్,భరద్వాజ్ సందీప్,పద్మా రావ్ తదితరులు పాల్గొన్నారులి

## ఇందిరమ్మ గృహప్రవేశానికి విచ్చేసిన మాజీ విప్ అనిల్

**ప్రజా జ్యోతి, బాల్కొండ** మే 8 కిసాన్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా మాజీ విప్ ఈరవత్రి అనిల్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చాట్ల నరేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ గౌడ్ డిసిసి డెలిగేట్ తమ్మె కపిల్ కుమార్ కిసాన్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనికరపు గంగాధర్ మరియు మండల ప్రధాన కార్యదర్శి ఆరుట్ల రమేష్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెనుగొండ హనుమంతు పురుషోత్తం, లక్ష్మీనారాయణ, నరేందర్, భూపిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## ఈ నెల 10న తెలంగాణ రన్ - 2026

**నిజామాబాద్, ప్రజాజ్యోతి, మే 08** :సొసైటీ ఫర్ తెలంగాణ రన్నర్స్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన "తెలంగాణ రన్ --2026" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సొసైటీ ప్రధాన కార్యదర్శి మగ్గరి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఉదయం 5.30 గంటలకు జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానం నుంచి తెలంగాణ రన్ ప్రారంభం అవుతుందని, ప్రధాన మార్గాల మీదుగా కొనసాగి తిరిగి కలెక్టరేట్ మైదానంకు చేరుకుంటుందని అన్నారు. 2 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్ల విభాగాల్లో రేసులు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రన్ ను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. ఆరోగ్యం, ఫిట్‌నెస్, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు తెలంగాణలో రన్నింగ్ సంస్కృతిని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పరుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రకృతి వైవిధ్యం, పర్యాటక ప్రదేశాలను ప్రజలకు పరిచయం చేయడం కూడా ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ రన్‌లో విద్యార్థులు, యువత, ఉద్యోగులు అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## కోటగిరి మండలంలోని పిఎసిఎస్ కొత్తపల్లి పాలకవర్గం బాధ్యతల స్వీకారం.




**కోటగిరి, మే 8, ప్రజా జ్యోతి.**రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వ ఆదేశాల మేరకు, కోఆపరేటివ్ శాఖ సూచనల ప్రకారం, శుక్రవారం మధ్యాహ్నం 12:15 గంటలకు పిఎసిఎస్ కొత్తపల్లి సొసైటీ పాలకవర్గం అధికారికంగా బాధ్యతలు స్వీకరించింది. ఈ సందర్భంగా ఇంచార్జ్ చైర్మన్‌గా డాక్టర్ వెనిగళ్ళ సునీల్ కుమార్ చౌదరి బాధ్యతలు చేపట్టగా, డైరెక్టర్లుగా పులిచెర్ల లక్ష్మారెడ్డి, గుగులోతు తుకారాం, వల్లెపల్లి శ్రీనివాసరావు, దుబాస్ కృష్ణ, సురేష్ పటేల్, బాటి నిరంజన బాయి, సుభాష్ పటేల్ మరియు శంకర్ బాధ్యతలు స్వీకరించారు. పిఎసిఎస్ కొత్తపల్లి ఇంచార్జ్ సెక్రటరీ కమలేష్ మరియు ప్రభుత్వ పర్సన్-ఇన్-చార్జ్ ఎం. పుష్ప మేడం నుండి పాలకవర్గం అధికారికంగా చార్జ్ తీసుకుంది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పాలకవర్గం సొసైటీ కార్యాలయంలో రైతులకు సంబంధించిన ట్యాబ్ ఎంట్రీలు మరియు ఇతర సేవలను పరిశీలించింది. రైతులకు అవసరమైన సేవలను త్వరితగతిన మరియు పారదర్శకంగా అందించాలని అక్కడున్న సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా, రైతుల పనులను ఆలస్యం చేయకుండా వెంటవెంటనే పూర్తి చేయాలని, సొసైటీ వ్యవహారాల్లో ఎటువంటి అశ్రద్ధ వహించవద్దని సిబ్బందికి సూచించడం జరిగింది. ప్రతిరోజూ పాలకవర్గం పర్యవేక్షణ కొనసాగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, సిబ్బంది మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## నేటితో ముగిసిన డిగ్రీ పరీక్షలు

**టీయు, డిచ్పల్లి, ప్రజాజ్యోతి,** మే 8 :తెలంగాణ వర్సిటీ పరిధిలో డిగ్రీ రెగ్యులర్ /బ్యాక్ లాగ్ పరీక్షలు నేటితో ప్రశాంతంగా ముగిశాయని అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంట. చంద్ర శేఖర్ తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిధిలో మొత్తం 17 పరీక్ష కేంద్రాలలో ఉదయం జరిగిన నాల్గవ సెమిస్టర్ రెగ్యులర్, ఐదవ సెమిస్టర్ బ్యాక్లాగ్ పరీక్ష కు 293 మంది విద్యార్థులకు గాను 282 మంది విద్యార్థులు హాజరు కాగా 11 మంది గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు.

## దోస్త్ మొదటి విడత ధ్రువపత్రాల పరిశీలన



**టీయు - డిచ్పల్లి, ప్రజాజ్యోతి, మే 8 :** డిగ్రీ కళాశాలల ప్రవేశాలకు నిర్వహిస్తున్న ఙూఙ (దోస్త్ ) 2026-27 మొదటి విడతలో చీజజ మరియు ూజూశీతీం విభాగాల ధ్రువపత్రాల పరిశీలన శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీలో నిర్వహించడం జరిగింది. యూనివర్సిటీ పరిధిలో చీజజ- 20 మరియు ూజూశీతీం -14 మంది విద్యార్థులు దృవపత్రాల పరిశీలనకు హాజరైనట్లు యూనివర్సిటీ ఙూఙ సమన్వయకర్త డాక్టర్ వాసం. చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చీజజ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.ఆర్. నేత తో పాటు నరేష్, రవీందర్ మరియు సురేష్ లు పాల్గొన్నారు.

## బోధన్ లయన్స్ క్లబ్ రీజినల్ అవార్డుల వేడుక ఘనంగా నిర్వహణ..



**ప్రజా జ్యోతి బోధన్.మే.8..** నిజామాబాద్ జిల్లా బోధన పట్టణంలోని లైన్స్ క్లబ్ ఆఫ్ అయ్యప్పన్ సేవా ఆధ్వర్యంలో ప్రధానోత్సవం కార్యక్రమం వైభవంగా జరిగింది సమాజ సేవ ప్రజా సంక్షేమం కార్యక్రమంలో విశేష సేవలు అందిస్తున్న లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రత్యేక అవార్డులతో సత్కరించింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యాదవ్ కృష్ణ తాసిల్దార్ విట్టల్ వార్డులను అందజేశారు. లైన్స్ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ ఎల్ఎన్పి బసవేశ్వర రావు చేతుల మీదుగా సత్కార కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాట్లాడిన బసవేశ్వరరావు బోధన్ అయ్యప్పన్ సేవ క్లబ్ సామాజిక సేవలో ముందుంటుందని ప్రజలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ప్రశంసించారు. సమాజ సేవ అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు ఆయన అభినందించారు

## గ్రామీణ ఉపాధి హామీ కూలీల వనభోజనాలు

**ప్రజా జ్యోతి,** బాల్కొండ మే 8 జలాల్ పూర్ గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు వనభోజనాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే గ్రామ సర్పంచ్ గుండేటి మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ మూగ భోజన్న,ఎంపీడీఓ విజయ్ భాస్కర్ రెడ్డి, సూపరేడెండ్ రమణ,ఏ పీ ఓ ఇందిర మేడం, పిఏ వరగంగా మేడం, రవీందర్ సార్, ఏ సి ఓ రమ మేడం,జి పి కార్యదర్శి దేవేందర్ సార్, ఫీల్డ్ అసిస్టెంట్ గాడ్చాంద అనిల్ కుమార్ సన్మానించారు.



## ఇందిరమ్మ గృహ ప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముత్యాల సునీల్ కుమార్



ప్రజా జ్యోతి, బాల్కొండ మే 8 బాల్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన ధోన్పాల్ శాంతబాయి, వినాయక్ నగర్ కాలానికి చెందిన న్యావనంది స్వప్న ఇద్దరు నూతనంగా నిర్మించుకున్న 2 ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ఈరోజు బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్కొండ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ గౌడ్,పీసీసీ ఉపాధ్యక్షుడు చాట్ల నరేష్, పీసీసీ కార్యదర్శి మొహమ్మద్ యూనిస్, గ్రామ శాఖ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, యూత్ కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షుడు తౌట్ అరవింద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందారపు శ్రీనివాస్,పుప్పాల విద్యా సాగర్, వార్డు సభ్యులు పిట్ల దయాకర్, పుల్లయి నవీన్ కుమార్, నాయకులు ధోన్పాల్ సాయన్న,జక్క గంగారెడ్డి,మెట్టు అశోక్,రాజ్ కుమార్,భరద్వాజ్ సందీప్,పద్మా రావ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కోటగిరి ఉమ్మడి మండలాలలో పశు వైద్య శిబిరాలు

ఉచిత వైద్య సేవలు, గడ్డి విత్తనాల పంపిణీతో రైతులకు ఊరట లి

**పొతంగల్,ప్రజాజ్యోతి,** మే 8 తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పొతంగల్ మండలాలలోని టాక్లి , గ్రామాల్లో పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత వైద్య, గర్భకోశ చికిత్స శిబిరాలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ శిబిరాలకు పశు పెంపకదారులు భారీగా హాజరై సేవలను వినియోగించుకున్నారు. శిబిరంలో మొత్తం 58 పశువులకు వివిధ అనారోగ్య సమస్యలపై చికిత్సలు అందించగా, 45 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించారు. అదేవిధంగా 30 జీవాలకు సాధారణ వైద్య సేవలు అందించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. వేసవికాలంలో పశువుల యాజమాన్య పద్ధతులు, పశువులకు వచ్చే వ్యాధులు, పాడి దిగుబడి పెంపు, దూడల సంరక్షణ తదితర అంశాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధుల చేతులమీదుగా రైతులకు సబ్సిడీపై గడ్డి విత్తనాలు, ఉచిత లవణ మిశ్రమం, మందులు పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు, టాక్లి గ్రామ సర్పంచి పద్మావతి సాయికిరణ్, ఉప సర్పంచి సురేఖ జ్యోతిపాల్, పశు వ్యాధి ప్రయోగశాల అదనపు సహాయసంచాలకులు డాక్టర్ కిరణ్ దేశ్ పాండె,వైద్యులు డాక్టర్ సురేష్ కుమార్, పశు వైద్య సిబ్బంది పశుపెంపకం దారులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ క్యాంపస్ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష

**నిజామాబాద్, ప్రజాజ్యోతి,** మే 08 : జక్రాన్ పల్లి మండలం కలిగోట్ లో నెలకొల్పనున్న జవహర్ నవోదయ విద్యాలయ కొత్త క్యాంపస్ భవన నిర్మాణం పనుల పురోగతిపై కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతతో వేగంగా జరిపించాలని, విద్యార్థులకు అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జవహర్ నవోదయ ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి.జోజి బాబు, డిఈఓ అశోక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మందర్నలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆనందం.

**ప్రజా జ్యోతి బోధన్. మే.** 8.. నిజాంబాద్ జిల్లా సాలూరు మండలం లో మందర్మన గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఏఎంసి చైర్మన్ శంకర్ ఎమ్మార్వో నవాజ్ హుస్సేన్ ఎండిఓ శ్రీనివాస్ ఇతర అధికారులు కలిసి ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. పేద ప్రజల సొంతింటి కలను సహకారం చేసి తమకు ఆత్మగౌరవాన్ని ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అభినందనలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు. దేవ్ భాయ్ శిరీష పూర్ణిమ కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మందర్న రవి సర్పంచ్ సావిత్రి గంగాధర్ హౌసింగ్ అధికారులు పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు



## ఆదాయపు పన్ను చట్టం-2025పై అవగాహన

**నిజామాబాద్, ప్రజాజ్యోతి,** మే 08 : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం ఆదాయపు పన్ను చట్టం-2025పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆదాయపు పన్ను శాఖ సీనియర్ అధికారులు సురేష్, శుభంసింగ్, ఐశ్వర్య తదితరులు విచ్చేసి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు అవగాహన కల్పించారు. సరళీకృత ఆదాయపు పన్ను చట్టం-2025 అమలులోకి వచ్చిన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా చేపట్టిన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ప్రారంభ్ -2026 పేరుతో ఇక్కడ కూడా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కొత్త చట్టం 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# బజారు భాషను వాడుతున్న కేటీఆర్

**పరువు తీసుకోకు ప్రశాంత్ రెడ్డి**
**రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ -మానాల మోహన్ రెడ్డి**



**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి,** మే 8: మాజీ మంత్రి గా పని చేసిన కేటీఆర్ బజారు భాషను మాట్లాడుతున్నారని, ఆ భాషను జిల్లాకు చెందిన ప్రశాంత్ రెడ్డి సమర్థించడం హాస్యాస్పదం అని కో ఆపరేటివ్ చైర్మెన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. ఈ జిల్లాకు సంబంధించినటువంటి మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డి నిన్న మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను ఉద్దేశించి మాట్లాడిన మాటలు పిసిసి అధ్యక్షునికి సవాల్ విసిరుతున్నట్లు ఉందని అన్నారు. నువ్వు నిజామాబాద్ కిరా, మీరు రుణమాఫీ చేసిన బోనస్ ఇచ్చిన రైతులకు చేయాల్సిన మేలు ఏం చేసినా నేను రాజకీయ సన్యాసం చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. పిసిసి అధ్యక్షునికి ఇచ్చిన సవాళ్లను మేము స్వీకరిస్తున్నాం. మీరు డేటు టైమ్స్ ఫిక్స్ చేయండి మేము చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం అన్నారు. మీరు చెప్పిన మాటలకి మా పిసిసి ప్రెసిడెంట్ వరకు ఎందుకు ఈ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్గా మాట్లాడడానికి నేను ఎప్పుడు సిద్ధంగా ఉన్నాను. ముఖ్యంగా మీరు మాట్లాడిన మాటల్లో మా ప్రభుత్వం మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం అవాస్తవమా.? 200 యూనిట్ల కరెంటు బిల్లు ఇస్తున్నాం అది అవాస్తవమా.? రైతులకి రూ.21 కోట్ల రుణమాఫీ చేశాం అది అవాస్తవమా.? ఖరీఫ్ లో గత రెండు సీజన్లుగా బోనస్ ఇస్తున్న మాట అవాస్తవమా.? ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్న మాట అవాస్తవమా.? మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్న మాట అవాస్తవమా.? ఇన్ని పనులు చేస్తున్నప్పుడు ఇవి కనిపించకుండా ఇంకా మీరు పిచ్చి ప్రేలాపన చేస్తూ ఉంటే మిమ్మల్ని చూసి నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదు అన్నారు. కచ్చితంగా నువ్వు నిజాయితీగా నీకు నిబద్ధత ఉంటే మీ బాస్ కెసిఆర్ ఇచ్చినటువంటి హామీలు 10 సంవత్సరాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. అప్పుడే మీరు రాజకీయ సన్యాసం తీసుకోవాలి. దళితులకు మూడు ఎకరాల భూమి ఇచ్చారా.? అప్పుడే మీరు రాజకీయ సన్యాసం తీసుకోవాలి. ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి ఇవ్వలేదు దానికి రాజకీయం సన్యాసం తీసుకోవాలి. ఇప్పటికీ 20 సార్లు రాజకీయ సన్యాసం తీసుకోవాలి. మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టిన కూడా ఇంకా పిచ్చివాళ్ళల మీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతుంటే దానికి అంతర్గతంగా కరెక్టు కాదని చెప్పడం పోయి ధనిని మీరు సమర్థిస్తూ మాట్లాడుతుంటే ఆయనతో పాటు మీకు కూడా పిచ్చెక్కిందని మేము అనుకోవాలో అనుకోకూడదు మీరు ఒకసారి ఆత్మపరిచిన చేసుకోవాలి. మీరు ఇచ్చిన హామీలపైన మేము ఇచ్చిన హామీలపైన చర్చరించడానికి మేము ఎప్పుడు సిద్ధంగా ఉన్నాం మహేష్ కుమార్ గారికి వేసిన సవాలు కాంగ్రెస్ పార్టీ తరపున మేము స్వీకరిస్తున్నాం ఈ జిల్లాలో ఎప్పుడైనా ఎలాంటి చర్చకైనా మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాం అన్నారు.

## కోడూరు ఆంజనేయస్వామి ఆలయంలో వైభవంగా కుంకుమార్చనలు



**కామారెడ్డి ప్రతినిధి మే 08. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి పట్టణంలోని కోడూరు గ్రామంలోని కోడూరు ఆంజనేయస్వామి ఆలయం సన్నిధానంలో హనుమాన్ జయంతి వరకు కొనసాగుతున్న ప్రతిష్ఠా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయి. శుక్రవారం నిర్వహించిన రెండవ రోజు కార్యక్రమాలలో భాగంగా సీతాదేవి, గౌరీదేవి, సువర్చలాదేవి ప్రీతి కొరకు సుమంగళుల చేత ప్రత్యేక కుంకుమార్చనలు, మంగళ నీరాజనాలను పండితులు గంగవరం ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తుల నామస్మరణలతో మార్మోగింది. హనుమాన్ జయంతి వరకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ కార్యక్రమం నిర్వహణ

డాక్టర్ రాంప్రసాద్





**సదాశివనగర్, మే 08 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు తెలంగాణ పశు గణాభివృద్ధి సంస్థ ల సంయుక్త ఆధ్వర్యంలో పశుసంవర్ధక ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల పశువైద్య అధికారి డా. రాంప్రసాద్. మాట్లాడుతూ వేసవికాలంలో పశువులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు దూడల పోషణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 30 బర్లకు 25 అవులకు ఉచిత చికిత్స చేయడం జరిగింది 20 కిలోల గడ్డి విత్తనాల పంపిణీ చేయడం జరిగింది. పాడి రైతులకు సబ్సిడీమీద ప్రభుత్వం అందిస్తున్న గడ్డి విత్తనాలను తీసుకొని పచ్చిగడ్డి పెంచాలని కోరడం జరిగినది. కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల నరసింహులు. ఉప సర్పంచ్ పయ్యావుల గంగాధర్. డైరీ ప్రెసిడెంట్ దుబ్బాక నర్సారెడ్డి. పాడి రైతులు చిన్నయ్య.శ్రీనివాసరెడ్డి. మోసం రా రాజేందర్. పశువైద్య సిబ్బంది మరియు పాడి రైతులు పాల్గొనడం జరిగింది.ఐ

## ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికెట్స్ అందజేత



**సదాశివనగర్, మే 08 (ప్రజాజ్యోతి)** సదాశివ నగర్ మండల కేంద్రంలో మే డే వేడుకల్లో భాగంగా న్యాక్ లో శిక్షణ తీసుకొని ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికేషన్ సర్పంచ్ వంకాయల శిరీష-రవి అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ మేడే వేడుకల్లో భాగంగా శిక్షణ పొంది తిరుమల ప్రసాదించిన వారికి సర్టిఫికెట్ అందజేయడం మరియు లేబర్ కార్డు కోసం అప్లై చేసుకున్న వారికి కొత్త లేబర్ కార్డు అందజేయడం జరిగింది లేబర్ కార్డు అనేది వృత్తిపరంగా గవర్నమెంట్ తరపున చేసే వృత్తికి భరోసాగా ఉంటుందని లేబర్ కార్డు లేని ప్రజలు లేబర్ కార్డు పొందాలని అన్నారు. సుమారుగా 59 మందికి గాను కొత్త లేబర్ కు అప్లై చేసుకున్న వారు కార్డు పొందారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కామారెడ్డి జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సయ్యద్ కమ్రుద్దీన్. సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కొమ్ము జగదీష్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు విజయవంతం చేయడానికి గ్రామ పంచాయతీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకునే విధానాన్ని సిబ్బంది వివరిస్తున్నారని చెప్పారు. వృద్ధులు, నిరక్షరాస్యులకు ప్రత్యేక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.
గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. గ్రామాభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవల అందజేతలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను గ్రామ ప్రజలు అభినందించారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని గ్రామ నాయకులు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న సిబ్బందికి ఘనంగా వీడ్కోలు

-ఎస్సై పుష్పరాజ్




**సదాశివనగర్, మే 08 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ పోలీస్ స్టేషన్ నందు ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహించి జనరల్ ట్రాన్స్ఫర్ బదిలీపై వెళ్తున్న సిబ్బందికి శుక్రవారం పోలీస్ స్టేషన్లో ఎస్సై పుష్పరాజ్. ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై పుష్పరాజ్. మాట్లాడుతూ ప్రమోషన్ పై ఎ.స్.ఐ గా రామకృష్ణ. బదిలీ పై దేవరాజ్. అలాగే హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్ మురళీమోహన్లను సత్కరించి అభినందనలు తెలియజేశామన్నారు. కానిస్టేబుల్ రవి. జానకి రామ్. శ్రీనివాస్. అమీద్. ప్రసన్నలక్ష్మి. మరియు హోంగార్డ్ నరసింహులు. వీరిని ఘనంగా సన్మానించి ఘన వీడ్కోలు పలికారు. పోలీస్ స్టేషన్ అభివృద్ధికి ప్రజాసేవకు వారు అందించిన సేవలను అధికారులు మరియు సిబ్బంది ఈ సందర్భంగా కొనియాడారు భవిష్యత్తులో వారు మరింత ఉన్నంత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి మే 08. (ప్రజాజ్యోతి)** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం పరిశీలించారు. ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేసి, నిరంతర పర్యవేక్షణ కొనసాగించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గోదాం పరిసర ప్రాంతాల భద్రత, రికార్డుల నిర్వహణ, సీలింగ్ ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించారు.

## దిగుబడి మెండు.. నిబంధన దండు.

ఎకరాకు 32 క్వింటాళ్ల పరిమితితో రైతన్న బేజారు
**అదనపు ధాన్యం అమ్ముకోలేక అయోమయం..**



బీర్కూర్, ప్రజాజ్యోతి, మే 8 ఈ ఏడాది వేసవి కాలం రైతులకు తీపి కబురుతో పాటు చేదు అనుభవాన్ని మిగిల్చింది. ప్రకృతి కరుణించి, చీడపీడల బెడద లేకపోవడంతో పొలాలు పసిడి రంగు పులుముకున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా దిగుబడులు రావడంతో మురిసిపోతున్న రైతన్నకు, ప్రభుత్వ కొనుగోలు నిబంధనలు ఇప్పుడు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. దిగుబడి ఎక్కువ.. లిమిట్ తక్కువ... అన్న చందంగా మారిన తీరుపై అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రికార్డు స్థాయిలో దిగుబడులు.. సాధారణంగా వరి సాగులో ఎకరాకు 30 నుండి 32 క్వింటాళ్ల వరకు దిగుబడి రావడం పరిపాటి. కానీ, ఈ వేసంగిలో వాతావరణం అనుకూలించడంతో ఎకరాకు ఏకంగా 35 నుండి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోంది. వైరస్ ప్రభావం అసలే లేకపోవడంతో గింజ గట్టిపడి, నాణ్యమైన పంట చేతికొచ్చింది. కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని సంతోషించే లోపే, కొనుగోలు కేంద్రాల్లో పెట్టిన లిమిట్ రైతుల ఆశలపై నీళ్లు చల్లుతోంది.

**అడ్డంకిగా మారిన 32 క్వింటాళ్ల నిబంధన....**

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఒక ఎకరానికి కేవలం 32 క్వింటాళ్లను మాత్రమే సేకరించాలని నిబంధన విధించారు. దీనివల్ల ఎకరాకు అదనంగా పండిన 5 నుండి 8 క్వింటాళ్ల ధాన్యాన్ని ఏం చేసుకోవాలో తెలియక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మద్దతు ధర దక్కాలంటే ప్రభుత్వానికే అమ్మాలి, తీరా అక్కడికి వెళ్తే లిమిట్ దాటిందని వెనక్కి పంపుతున్నారు.

**ప్రత్యామ్నాయాల వేటలో రైతన్న....**

నిబంధనల నుంచి గట్టెక్కేందుకు రైతులు రకరకాల ఇబ్బందులు పడుతున్నారు. తమకు తెలిసిన ఇతర రైతుల పేర్ల మీద ధాన్యాన్ని తోలడం లేదా వేరే వారి పట్టాదారు పాస్ పుస్తకాల కోసం వెతుక్కోవాల్సి వస్తోంది. మద్దతు ధర దక్కించుకోవడానికి ఇంతలా కష్టపడాలా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. కాయకష్టం చేసి పంట పండిస్తే, ఎక్కువ పండిందని శిక్ష వేస్తారా? ప్రభుత్వం వెంటనే స్పందించి దిగుబడికి అనుగుణంగా సేకరణ పరిమితిని పెంచాలని పలువురు బాధిత రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వాస్తవ పరిస్థితులను సమీక్షించాలని, క్షేత్రస్థాయిలో ఉన్న దిగుబడి ఆధారంగా ధాన్యం సేకరించి అన్నదాతను ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

## గాంధారిలో వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాలు

భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపు.. అమ్మవారికి ప్రత్యేక పూజలు



**గాంధారి, మే 08 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగ శుక్రవారం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను తలపై ధరించి ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య సాగిన బోనాల ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది.అనంతరం ఆలయంలో అమ్మవారికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ వేడుకల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులంతా కలిసికట్టుగా ఉత్సవాలను విజయవంతం చేయగా, గ్రామానికి అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని భక్తులు ప్రార్థించారు.

## ఇందిరా మహిళా శక్తి భవన పనులను పరిశీలించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి మే 08. (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం రూ.5 కోట్లతో మంజూరు చేసిన జిల్లా ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతి, నాణ్యతా ప్రమాణాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. 2026 మే 25వ తేదీలోగా పనులను పూర్తి చేసి సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, మహిళా సాధికారతకు ఇందిరా మహిళా శక్తి భవనం వేదిక కావాలి. భవన నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ పడొద్దు. నిర్దేశించిన గడువులోగా, అన్ని సౌకర్యాలతో పనులు పూర్తి చేయాలి. స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ, ఉత్పత్తుల మార్కెటింగ్కు ఈ భవనం ఉపయోగపడేలా తీర్చిదిద్దాలి అని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, డీఆర్డీఓ సురేందర్, డీపీఆర్ఈ దుర్గాప్రసాద్, పీఆర్ డీఈఈ స్వామి దాస్, డీ పీ ఆర్ ఓ తిరుమల. ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**కామారెడ్డి ప్రతినిధి మే 08. (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం కామారెడ్డి నియోజకవర్గ పార్టీ ఆఫీస్ కార్యాలయంలో టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదినా వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవితాంతం బాగుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో,ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్,సబ్బాని హరికృష్ణ, క్రిడా అధ్యక్షులు నర్సాగౌడ్,మున్సిపల్ కౌన్సిలర్లు,గడ్డమీది మహేష్,మాజీ కౌన్సిలర్లు,జమీల్, చింతల రవీందర్ గౌడ్, గౌరీ నవీన్, చేవెళ్ల రాజు, బల్ల శ్రీనివాస్,సునీల్ గౌడ్,బండారి శ్రీకాంత్,శశి, నిరంజన్, రాహుల్, మెహర్ బాబా గౌడ్, ఉన్నారు..

## నేడు జాతీయ ఆరోగ్య బృందం సందర్శన

డాక్టర్ సురేష్

**రామారెడ్డి మే 08(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జాతీయ బృందం ఆకస్మికంగా సందర్శించనుంది.
ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, రోగుల ఫలితాలు, పరిశుభ్రత, రోగులకు అందుతున్న సౌకర్యాలు, టీబి,కుష్ఠ వ్యాధి,తదితర కార్యక్రమాల రికార్డులను పరిశీలించనున్నారు. రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు గతంలో ఎన్ క్యూ ఏ ఎస్ గుర్తింపు పొందిన ఆసుపత్రి కావడంతో, జాతీయ బృందం అన్ని విభాగాలను సమగ్రంగా తనిఖీ చేయనుంది. ఈ కార్యక్రమానికి వైద్యులు, సిబ్బంది అందరూ హాజరై పూర్తి స్థాయిలో సహకరించనున్నారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడమే యొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లక్ష్యం. అని వైద్యాధికారి సురేష్ తెలిపారు.

## పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొన్న రాష్ట్ర యువజన నాయకుడు

- మహమ్మద్ ఇలియాస్



కామారెడ్డి ప్రతినిధి మే 08. (ప్రజాజ్యోతి) కామారెడ్డి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన వివాహాది శుభకార్యాలలో రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గం పాల్వంచ మండలంలోని ఫరీద్‌పేట గ్రామంలో ఉమ్మడి మాచారెడ్డి మహిళా అధ్యక్షురాలు జ్యోతి కుమార్తె వివాహ వేడుకకు హాజరైన మహమ్మద్ ఇలియాస్ గారు, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. అనంతరం కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన పలు వివాహాది శుభకార్యాలలో కూడా పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# జనాభా లెక్కల స్వీయ గణనపై విస్తృత అవగాహన సదస్సు

**ప్రజలు తప్పనిసరిగా స్వీయ గణన పూర్తి చేయాలి : తహసీల్దార్ రాజశేఖర్**





**పెద్ద కొడప్‌గల్, మే 08: (ప్రజాజ్యోతి)** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్న నేపథ్యంలో పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో శుక్రవారం "స్వీయ గణన (రావశ్రీట జుఅబఎవతీష్అశీఅ)"పై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలోని అన్ని శాఖల సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమానికి తహసీల్దార్ రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు స్వీయ గణన విధానం, ప్రాముఖ్యత, నమోదు ప్రక్రియపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనాభా లెక్కలు దేశ అభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని తెలిపారు. ప్రతి పదేళ్లకు ఒకసారి నిర్వహించే జనాభా గణన ఆధారంగానే ప్రభుత్వాలు అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రజల సంఖ్య, విద్యా స్థాయి, ఉపాధి పరిస్థితులు, నివాస వివరాలు, సామాజిక ఆర్థిక అంశాలపై ఖచ్చితమైన సమాచారం అందినప్పుడే ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడం సాధ్యమవుతుందని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం డిజిటల్ విధానంలో స్వీయ గణన ప్రక్రియను అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్ ద్వారా లేదా ఆన్‌లైన్ పోర్టల్ సహాయంతో ఇంటి నుంచే కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. ఈ విధానం వల్ల సమయం ఆదా కావడంతో పాటు వివరాల నమోదు వేగవంతంగా, పారదర్శకంగా జరుగుతుందని పేర్కొన్నారు. స్వీయ గణనలో కుటుంబ యజమాని పేరు, మొబైల్ నంబర్, నివాస వివరాలు వంటి సమాచారం నమోదు చేయాల్సి ఉంటుందని వివరించారు. నమోదు సమయంలో సరైన వివరాలు ఇవ్వాలని, తప్పుడు సమాచారం నమోదు చేయరాదని సూచించారు. ప్రజలు నమోదు చేసిన సమాచారం పూర్తిగా గోప్యంగా భద్రపరచబడుతుందని, ఆ వివరాలను కేవలం ప్రభుత్వ గణాంకాల కోసం మాత్రమే వినియోగిస్తారని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రామ సచివాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ సభలు, యువజన సంఘాల ద్వారా ప్రజలకు స్వీయ గణనపై ప్రచారం చేపడుతున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు నమోదు ప్రక్రియలో సాయం అందిస్తున్నామని తెలిపారు. మే 10వ తేదీ వరకు స్వీయ గణన ప్రక్రియ కొనసాగుతుందని, ప్రతి కుటుంబం తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత ముందుకు వచ్చి గ్రామాల్లో పెద్దలకు, నిరక్షరాస్యులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో 100 శాతం స్వీయ గణన పూర్తి చేయడం ద్వారా మండలాన్ని ఆదర్శ మండలంగా నిలపాలని అన్నారు. జుక్కల్ మాజీ శాసనసభ సభ్యుడు సౌధాగర్ గంగారం మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి కుటుంబం బాధ్యతగా స్వీయ గణనలో పాల్గొని సరైన వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఎంపీడీవో బి.ఆర్. అభినవ్ చందర్ మాట్లాడుతూ, మండలంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు అవసరమైన సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో లక్ష్మీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శామప్ప, నాయకులు మహేందర్ రెడ్డి, బస్వరాజ్, సంజీవ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మిల్లులతో అధికారుల మూలాఖత్.

**తీరని సమస్యలు.. పట్టించుకోని అధికారులు**

**ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే**

**ఆందోళన చెందుతున్న రైతన్నలు**

**బీర్కూర్, ప్రజా జ్యోతి, మే 8** కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన నాటి నుంచి మద్దతు ధర వస్తుందని ఆశతో కేంద్రాలకు తీసుకొచ్చిన రైతులకు వివిధ సమస్యలు ఎదురవుతూనే ఉన్నాయి. ఒకవైపు అధికారులు సమస్యలు లేకుండా అన్నదాతలకు ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా అధికారులు సూచిస్తూనే ఉన్నారు. కానీ క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో రైతులు ఇబ్బందులకు గురవుతూనే ఉన్నారు. దీంతో బీర్కూర్, నసుల్లాబాద్ మండలాల ఆయా శాఖల అధికారులు మిల్లుల తో మూలాఖత్ అయ్యారని ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. అదనపుతరుగు విషయంలో రైతుల ఇబ్బందులపై ప్రత్యేక కథనం. రోడ్ ఎక్కుతున్న స్పందించని అధికారులు...
తమ సమస్యలను పరిష్కరించాలని రైతులు రోడ్డు ఎక్కుతున్న సంబంధిత శాఖ అధికారులు స్పందించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేపట్టాలని ఒక వైపు జిల్లా అధికారులు సూచిస్తున్న క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదు. దీనికి ప్రధాన కారణం ఆయా శాఖల అధికారులు మిల్లులతో ములకత్ కారణమేనని బహిరంగ ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. సమస్య ఏర్పడినప్పుడు హడావిడి...
రైతులు రోడ్డెక్కగానే అక్కడికి చేరుకున్న అధికారులు హడావిడిగా రైతులను సర్ది చెప్పి ధర్నాలను విరమింప చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ధర్నాలు జరగకుండా రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవడంలో క్షేత్రస్థాయిలో విఫలమవుతున్నారని విషయం బాహాటంగానే తెలుస్తుంది. ఈ విషయంలో ఆయా శాఖల అధికారులు పలు మిల్లులతో మొలకత్ అయినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తేనే మరిన్ని విషయాలు వెలుగులోకి రానున్నాయి. మరి అధికారులు పర్యవేక్షించి రైతుల ఇబ్బందులు తీరుస్తారా శిరమాములుగా వదిలేస్తారా అనేది వేచి చూడాల్సిందే.

# ఇస్రోజీవాడిలో సెల్ఫ్ ఎన్యుమారేషన్ కార్యక్రమం

**ప్రతి కుటుంబం తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలి**

**సర్పంచ్ చిందం మల్లేష్ ఉప సర్పంచ్ సిద్ధం స్వామి**

**ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి కోసం ప్రజల్లో అవగాహన**

**కామారెడ్డి, రూరల్ మే 8 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సెల్ఫ్ ఎన్యుమారేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజల వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు విశేష స్పందన తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రజలకు సెల్ఫ్ ఎన్యుమారేషన్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబం తమ కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ సమాచారం, మొబైల్ నంబర్లు, చిరునామా వంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరాలంటే సరైన సమాచారం నమోదు చేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, దేశం డిజిటల్ వైపు వేగంగా అడుగులు వేస్తోందని, ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా అందించేందుకు సెల్ఫ్ ఎన్యుమారేషన్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా మారాయని అన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు అపోహలు, సందేహాలకు లోనుకాకుండా అధికారులు, సిబ్బంది సూచనల మేరకు వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం అందించే సేవలు, ధ్రువపత్రాలు, సంక్షేమ పథకాల లబ్ధి సులభంగా పొందేందుకు ఈ ప్రక్రియ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ కల్పన మాట్లాడుతూ, సెల్ఫ్ ఎన్యుమారేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ పంచాయతీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకునే విధానాన్ని సిబ్బంది వివరిస్తున్నారని చెప్పారు. వృద్ధులు, నిరక్షరాస్యులకు ప్రత్యేక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. గ్రామాభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవల అందజేతలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను గ్రామ ప్రజలు అభినందించారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని గ్రామ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, ఆశా కార్యకర్తలు, గ్రామ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కారు అదుపుతప్పి బోల్తా

**ఇద్దరికీ తీవ్ర గాయాలు**

**రైల్వే కాంట్రాక్టర్ పై ఫిర్యాదు**





**రామారెడ్డి మే 08 (ప్రజా జ్యోతి)**దరామారెడ్డి మండలం గిద్దా గ్రామానికి చెందిన మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్, తండ్రి పేరు లింబ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు అక్కా అనిత , బావ రమేష్ గౌడ్ ఇరువురు గురువారం రాత్రి ఫిర్యాదుదారుని ఇంటికి వచ్చి తిరిగి గిద్దా నుండి కామారెడ్డి వైపు వెళ్తుండగా రంగంపేట శివారులో రైల్వే గేట్ వద్ద రైల్వే పనుల కోసం తీసిన కాలువలో ప్రమాదవశాత్తు తమ కార్ తో సహా కాలువలో పడిపోవడం జరిగింది. కాలువలో పడ్డ వారి అరుపులు విని గ్రామస్తులు అట్టి రహదారి దగ్గర ఉన్న వారు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి అందరూ కలిసి ప్రమాద బాధితులను జెసిబి సహాయంతో బయటకు తీయడం జరిగింది. ఇరువురికి రక్త గాయాలు అయ్యాయి. కాగా ఇట్టి రహదారికి పక్కన దాదాపు నెల కింద కాలువ తీసి పెద్ద పెద్ద సిమెంట్ పైపులు పెట్టి ఉండటం వలన ప్రయాణికులకు అపాయం తెలిసి కూడా ప్రమాద నివారణ చర్యలు కానీ ప్రమాద హెచ్చరిక బోర్డులు కానీ పెట్టని రైల్వే కాంట్రాక్టర్ సుదర్శన్ రెడ్డి పై చట్టరీత్యా చర్య తీసుకోగలరని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. అని స్థానిక ఎస్సై పి. రాజశేఖర్ తెలిపారు.

## గంగమ్మ తల్లి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట

**-ధ్వజస్తంభ ప్రతిష్టాపన**




**రామారెడ్డి మే 08 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న గంగపుత్రుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి విగ్రహానికి శుక్రవారం ప్రతిష్టాపన వేద పండితులు పురోహితుల వేదమంత్రాలతో ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తదుపరి భారీ ఎత్తున ధ్వజస్తంభ స్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గంగపుత్రులు, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరమళ్ల తాండలో 100 శాతం స్వీయ గణన పూర్తి

**ప్రతి కుటుంబం స్వీయ గణనలో పాల్గొనడం అభినందనీయం - తహసీల్దార్ రేణుక చౌహాన్**



**గాంధారి, మే 08 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని పరమళ్ల తాండ గ్రామంలో శుక్రవారం 100 శాతం స్వీయ గణన ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రభుత్వ సూచనల మేరకు స్వీయ గణన కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు.గ్రామంలోని ప్రతి కుటుంబం తమ వివరాలను సమగ్రంగా నమోదు చేయడంతో స్వీయ గణన పూర్తి స్థాయిలో విజయవంతమైందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం సాఫీగా పూర్తయిందన్నారు. కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన గ్రామస్థులు, సిబ్బందికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గండి వేట్ వివాహ వేడుకలో పాల్గొన్న బి ఆర్ ఎస్ మాజీ జెడ్పీటీసీ తానాజీ రావు



**గాంధారి, మే 08 (ఆంధ్రజ్యోతి)** గాంధారి మండలంలోని గండివేట్ తాండకు చెందిన మాజీ సర్పంచ్ తేజావత్ రూప్ల కుమార్తె వివాహ మహోత్సవానికి మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తానాజీ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి వధూవరులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్దుల్ ఫారుక్, డైరెక్టర్ బాల్‌రాజ్, మాజీ డైరెక్టర్ సాయిలు, నాయకులు నర్సింగ్, హరిలాల్, శివ, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో వివాహ వేడుక ఘనంగా జరిగింది.

## ధర్మరావుపేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సర్పంచ్ ఉమర్. సూచన**



**సదాశివనగర్, మే 08 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం ధర్మరావుపేట్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను గ్రామ సర్పంచ్ ఉమర్. శుక్రవారం సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎన్నో నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కలుగుతోందని ఆయన తెలిపారు. గ్రామంలోని లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ఎంతో ఉపయోగకరమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచ్ ఉమర్, పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులు ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకొని ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. హౌసింగ్ ఏఈ, డీఈలతో కలిసి ఇంటింటికి వెళ్లి నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన, ఎక్కడైనా సాంకేతిక సమస్యలు లేదా ఇతర ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, నాణ్యమైన సామగ్రిని ఉపయోగించాలని అన్నారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అభివృద్ధి పనుల అమలుపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని సర్పంచ్ ఉమర్. తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు కావడానికి ప్రజల సహకారం అవసరమని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో గ్రామంలోని పేద కుటుంబాలకు భద్రమైన నివాసం కలగనుండటంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్న సర్పంచ్ ఉమర్‌ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, డీఈ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగేది కొండంత ఇచ్చేది గోరంత

**మారని బీడీ కార్మికుల బతుకులు...**
**పెంచిన వేతనాల్లో కోతలు...**
**వర్ధిబీడీ పేరుతోశ్రమ దోపిడీ...**
**వట్టించుకోని ప్రజాప్రతినిధులు**





(ఏడ్ల సంజీవయ్య – నిజామాబాద్ )

బీడీ కార్మికులు అంటేనే పోగచూరిన బతుకులు అనేది అందరికి తెలిసిన సత్యం. ఎన్నికల సమయంలో తప్పా బీడీ కార్మికులు మళ్లీ ఎప్పుడు రాజకీయ నాయకులకు, అధికారులకు గుర్తుకు రారు. లక్షల మంది తమ సమస్యలను వరిష్కారించాలని వినతులు ఇచ్చిన, ర్యాలీలు చేసిన ధర్నాలు చేసిన ఫలితం ఉండటం లేదు. వీడికేడు మంది బీడీ కంపెనీల యాజమాన్యలు దర్జాగా శ్రమదోపిడీ చేస్తున్న వట్టించుకునే నాధుడు లేదు. కార్మిక సంఘాలు నాయకులు ఉన్నప్పటికి కార్మికుల బతులుకు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. అయితే గురువారం హైదరాబాద్ లో బీడీ కంపెనీ యాజమాన్యలు, కార్మిక సంఘాల ప్రతినిధుల చర్చలు జరిపి కార్మికులకు వేతనాలు పెంచారు. ఈ వేతనాలు రెండు సంవత్సరాల పాటు అమలులో ఉంటాయి.

**వేతనాల పెంపు...**

ప్రతి వేయి బీడీలకు రూ.275.23లు చెల్లించేలా బీడీ కంపెనీలకు కార్మిక సంఘాలకు మధ్య ఒప్పందం కుదిరింది. ఇది మే 1, 2026 నుంచి ఏప్రిల్ 30, 2028 వరకు అమలులో ఉంటుంది. సెలవు దినాలు, బోనస్ అన్ని కలిపి రూ.6.92 లు పెరిగాయి. పాత వేతనం రూ.268.31 ఉండగా పెరిగినది కలుపుకోని రూ.275.23ల చెల్లించేలా ఒప్పందం కుదిరింది. అలాగే ఇతర కార్మికులకు అంటే ప్యాకర్స్, మునిమ్ము, చాటన్ కార్మికులు, బట్టివాలాలతో పాటు వరిపాలన విభాగం సిబ్బందికి 14,500 మంది ఉన్నారు. వీరిలో ప్యాకర్స రూ.4500 చొప్పున ఇతర కార్మికులకు సిబ్బందికి రూ.2200 చొప్పున నెలసరి వేతనం పెరిగింది.

**పేరుకే పెంపు.. ఇచ్చేది శూన్యం...**

బీడీ కార్మికులకు వేతనాల చెల్లింవుల్లో యాజమాన్యల ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చలుజరవడం వేతనాలు పెంచడం అనవాయితీగా వస్తుంది. కానీ పెంచిన వేతనాలు చెల్లించడంలో మాత్రం వూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. దీని కోసం వని దినాలు తగ్గించడం, తగ్గించిన వని దినాల స్థానంలో వర్ధిబీడీ తయారు చేయించడం చేస్తున్నారు. ఇదంతా బహిరంగ రహస్యమే అయిన అటు కార్మిక శాఖ అధికారులు, ఇటు కార్మిక సంఘాల ప్రతినిధులు వట్టించుకునక్న పాపాన పోవడం లేదు. దీనితోడు రోజువారి బీడీ తయారిలోనూ తగ్గింపు చేయడం వల్ల కార్మికులకు శ్రమకు తగిన వేతనం అందడం లేదు. వాస్తవానికి వేయి బీడీలకు రూ.268,31లు ఇవ్వాలి. అదివారం, ఇతర సెలవు దినాలు పోనూ ప్రతి నెల కనీసం 21 నుంచి 24 వని దినాలు ఇవ్వాలి. కానీ వీటిలో 10 నుంచి 15 వని దినాలు మాత్రమే ఇస్తున్నారు. మిగిలినవని దినాలలో వర్ధిబీడీ వని కల్పిస్తున్నారు. ఈ వనికి ఏలాంటి పీఎఫ్, ఈఎస్ఐ, ఇతర వర్తింవులు ఏవి ఉండవు. వర్ధిబీడీ కంపెనీ కోసం చేస్తున్నప్పటికి ప్రతి వేయి బీడీలకు రూ.150 నుంచి రూ.160లకు మించి ఇవ్వడం లేదు. అంటే సుమారు నెలకు వది రోజుల వని దినాలు రోజుకు వేయి బీడీలకు గాను రూ.100 నుంచి రూ.120 లను కోల్పోవలసి వస్తుంది. ఇలా ఒకోక కార్మికురాలు రూ.1000 నుంచి రూ.1500 వరకు నష్టపోతున్నారు. పైగా అంటే దీని వల్ల బీడీ కార్మికులకు తీరాని నష్టం జరుగుతుంది. యాజమాన్యాలకు కోట్ల రూపాయాల లాభం చేకూరుతుంది. ఇదంతా బహిరంగమే అయినప్పటికి కార్మిక సంఘాల ప్రతినిధులు గానీ కార్మిక శాఖ అధికారులు గానీ పట్టంచుకున్న పాపాన పోవడం లేదు. ప్రతి రెండేళ్లకు ఒక్కసారి పెంచిన అది పేరుకే ఉంటుంది. కాని ఇచ్చేంది మాత్రం నామ మాత్రంగా మారి ఉతుంది.

అన్నింటికి అడ్డా... నిజామాబాద్...

బీడీ వరిశ్రమకు నిజామాబాద్ అడ్డాగా కొనసాగుతుంది. నిజామాబాద్ జిల్లాతో పాటు కామారెడ్డి, మెదక్, సిద్దిపేట్, సిరిసిల్లా, కరీంనగర్, జగిత్యాల, పెద్దవల్లి, అదిలాబాద్, నిర్మల్ జిల్లాలతో పాటు చుట్టు వక్కల మరికోన్ని జిల్లాలో బీడీ చరిశ్రమ కొనసాగుతుంది. వీటన్నింటికి కేంద్రంగా నిజామాబాద్ లో కంపెనీలు వని చేస్తున్నాయి. ఇక్కడ తయారు చేస్తున్న బీడీని మహారాష్ట్రతో పాటు నార్త్ ఇండియాలోని గుజరాత్, మధ్యప్రదేశ్, యూపి, బీహార్ రాష్ట్రాలకు తరలిస్తున్నారు. అక్కడ బీడీకి మంచి వ్యాపారం ఉండటంతో మన బీడీ అంతటి ప్రాచుర్యం ఉంది. నిజామాబాద్ కేంద్రంగా ఉన్న బీడీలు అన్ని తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యంగా ఉ త్తర తెలంగాణ జిల్లాలో 7 లక్షలకు పైగా ఉన్నారు. వీరి లెక్కల ప్రకారం బీడీ కంపెనీ యాజమాన్యలు ఏ స్థాయిలో దోపిడి చేస్తున్నారో అర్ధం చేసుకోవచ్చు.

నోరెత్తని ప్రజాప్రతినిధులు...

ఎన్నికల సమయంలో మీనహా ఇతర సమయంలో ప్రజాప్రతినిధులు బీడీ కార్మికుల గురించి నోరె ఎత్తడం లేదు. లక్షల సంఖ్యలో ఉన్న కార్మికుల వట్ల వూర్తి నిర్లక్ష్యంగా వ్యవహారింస్తున్నారు. దీనికి తోడు గెలిచిన ఏ పార్టీ అయిన బీడీ కంపెనీల యాజమన్యాలు నెలనెల మాముళ్లతో ఇటువైవు కన్నెత్తి చూడకుండా చేస్తున్నారు. అందుకే ఎన్నికల సమయంలో తప్పా ఇతర సమయంలో బీడీకార్మికులను వలకరించే దిక్కు ఉండటం లేదు.

# తల్లిదండ్రులు లేని యువతి పెళ్లికి అండగా నిలిచిన ధర్మరావుపేట్ సర్పంచ్ ఉమర్

**ఆర్థిక సహాయం అందజేసిన ధర్మరావుపేట ఎన్ఆర్ఐ బృందం**
**మానవత్వాన్ని చాటిన సేవా కార్యక్రమం**
**ఎన్ఆర్ఐ బృందం నుంచి రూ.15 వేల ఆర్థిక సాయం**
**'సామాజిక సేవే మా లక్ష్యం" సర్పంచ్ ఉమర్**



**సదాశివనగర్, మే 08 (ప్రజాజ్యోతి)** సమాజంలో ఆపన్నులకు అండగా నిలుస్తూ సేవాభావంతో ముందుకు సాగుతున్న సదాశివనగర్ మండలం ధర్మరావుపేట్ గ్రామ సర్పంచ్ ఉమర్. మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని ఓ నిరుపేద యువతి వివాహానికి అవసరమైన సహాయ సహకారాలు అందించి ఆదర్శంగా నిలిచారు. ఆ యువతి పెళ్లి వేడుకకు అవసరమైన దుస్తులు, మట్టెలు స్వయంగా అందజేసి ఆమెకు ధైర్యం చెప్పారు. ఇదే సందర్భంలో గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ సభ్యుల బృందం స్పందించి యువతి వివాహ ఖర్చుల నిమిత్తం రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసింది. గ్రామ ప్రజలు, యువకులు, పెద్దలు కలిసి యువతి పెళ్లి విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తూ ఆమెకు ఆశీస్సులు అందించారు. ఈ సహాయం ద్వారా గ్రామంలో మానవత్వం ఇంకా సజీవంగా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమర్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు లేని ఆడబిడ్డల పెళ్లిళ్లకు సహాయం చేయడం ద్వారా వారికి భరోసా కల్పించవచ్చని తెలిపారు. పేదల కష్టాలను దగ్గరగా చూసిన తమకు సహాయం చేయాలనే తపన ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. గ్రామంలో ఎవరికైనా అవసరం వచ్చినప్పుడు తమ వంతు సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. సర్పంచ్ ఉమర్. చేపడుతున్న సేవా కార్యక్రమాలు గ్రామ ప్రజల్లో ప్రశంసలు అందుకుంటున్నాయి. గతంలో కూడా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందిన ఆయన, ఇప్పుడు మరోసారి తన సేవాభావాన్ని నిరూపించారని గ్రామస్తులు కొనియాడుతున్నారు. గ్రామ అభివృద్ధితో పాటు సామాజిక బాధ్యతను కూడా నిర్వర్తిస్తున్న సర్పంచ్ ఉమర్. సేవలు ఆదర్శప్రాయమని పలువురు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొని యువతికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇస్రోజీవాడిలో సెల్ఫ్ ఎన్యుమారేషన్ కార్యక్రమం

**ప్రతి కుటుంబం తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలి**
**సర్పంచ్ చిందం మల్లేష్ ఉప సర్పంచ్ సిద్ధం స్వామి**
**ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి కోసం ప్రజల్లో అవగాహన**

**కామారెడ్డి, రూరల్ మే 8 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సెల్ఫ్ ఎన్యుమారేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజల వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు విశేష స్పందన తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రజలకు సెల్ఫ్ ఎన్యుమారేషన్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబం తమ కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ సమాచారం, మొబైల్ నంబర్లు, చిరునామా వంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరాలంటే సరైన సమాచారం నమోదు చేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, దేశం డిజిటల్ వైపు వేగంగా అడుగులు వేస్తోందని, ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా అందించేందుకు సెల్ఫ్ ఎన్యుమారేషన్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా మారాయని అన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు అపోహలు, సందేహాలకు లోనుకాకుండా అధికారులు, సిబ్బంది సూచనల మేరకు వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం అందించే సేవలు, ధ్రువపత్రాలు, సంక్షేమ పథకాల లబ్ధి సులభంగా పొందేందుకు ఈ ప్రక్రియ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ కల్పన మాట్లాడుతూ, సెల్ఫ్ ఎన్యుమారేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ పంచాయతీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకునే విధానాన్ని సిబ్బంది వివరిస్తున్నారని చెప్పారు. వృద్ధులు, నిరక్షరాస్యులకు ప్రత్యేక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో




నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. గ్రామాభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవల అందజేతలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను గ్రామ ప్రజలు అభినందించారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని గ్రామ నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, ఆశా కార్యకర్తలు, గ్రామ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మక్‌పల్లిలో భక్తి పారవశ్యంలో నల్ల పోచమ్మ జాతర

**పాల్గొన్న గ్రామ సర్పంచ్ గుర్రపు లక్ష్మి పాలకవర్గ సభ్యులు**
**కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ విజయలక్ష్మి**
**బోనాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పుల మోతలతో మారుమోగిన గ్రామం**





**కామారెడ్డి రూరల్ మే 8 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలో గ్రామదేవత నల్ల పోచమ్మ జాతరను ఈరోజు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. జాతర సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణాన్ని తలపిస్తూ భక్తజన సందోహంతో కళకళలాడింది. తెల్లవారుజాము నుంచే గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు సమర్పిస్తూ అమ్మవారికి మొక్కులు చెల్లించగా, యువకులు డప్పుల మోతల మధ్య ఊరేగింపుల్లో పాల్గొని జాతరకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. జాతరలో పోతరాజుల విన్యాసాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శరీరానికి పసుపు, కుంకుమ రాసుకుని సంప్రదాయ అలంకరణతో గ్రామ వీధుల్లో పోతరాజులు చేసిన విన్యాసాలు చూసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. డప్పుల శబ్దాలు, భక్తి గీతాలు, జై పోచమ్మ తల్లి నినాదాలతో గ్రామం మారుమోగిపోయింది. పిల్లలు, మహిళలు, వృద్ధులు భక్తి ఉత్సాహంతో పాల్గొని జాతరను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రపు లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే విజయలక్ష్మి, గ్రామ పాలకవర్గ సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామ ప్రజల ఐక్యతకు, సంప్రదాయ సంస్కృతికి నల్ల పోచమ్మ జాతర ప్రతీకగా నిలుస్తోందని సర్పంచ్ గుర్రపు లక్ష్మి పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు సంప్రదాయ పండుగలను కూడా ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. జాతర సందర్భంగా భక్తులకు తాగునీరు, ప్రసాదాల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. గ్రామ యువత స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు సహకారం అందించారు. భద్రతా చర్యల నిమిత్తం ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో జాతర ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక ఊరేగింపులు, సాంప్రదాయ కళారూపాలు, డప్పు కళాకారుల ప్రదర్శనలు జాతరకు మరింత ఆకర్షణగా నిలిచాయి. మహిళలు తలపై బోనాలు మోసుకుంటూ భక్తి గీతాల మధ్య చేసిన ఊరేగింపులు అందరినీ ఆకట్టుకున్నాయి. గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రతి ఏడాది నిర్వహించే నల్ల పోచమ్మ జాతర గ్రామ ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈసారి గత సంవత్సరాల కంటే మరింత ఘనంగా జాతర నిర్వహించడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. తిమ్మక్‌పల్లి గ్రామంలో జరిగిన ఈ నల్ల పోచమ్మ జాతర భక్తి, సంస్కృతి, సంప్రదాయాల కలయికగా ఘన విజయాన్ని సాధించింది.

## ఆర్టీసీ బస్సు,బైకు ఎదురెదురుగా ఢీ

**ఇద్దరికీ తీవ్ర గాయాలు.......**



**నాగిరెడ్డిపేట్,మే8(ప్రజాజ్యోతి):**ఆర్టీసీ బస్సు, బైకు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని జప్తిజాన్కంపల్లి గేటు వద్ద శుక్రవారం చోటుచేసుకుంది.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..... మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన కురుమ మల్లేశం (45) నాగిరెడ్డిపేట మండలంలోని జప్తి జాన్కంపల్లి గ్రామంలో బంధువైన కురుమ పోచయ్య జరిపిన పోచమ్మపండగకు వచ్చాడు. పండుగ అనంతరం తిరిగి ఇంటికి ద్విచక్ర వాహనంపై అత్త అంజమ్మను తీసుకొని వెళ్తుండగా అదే సమయంలో ఎల్లారెడ్డి నుంచి నర్సాపూర్ వెళుతున్న బస్సు జప్తి జనకంపల్లి గేటు వద్ద జాతీయ రహదారిపై ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో ఈఏంటి అనిల్, పైలట్ మహేష్ సహాయంతో ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు కాలేదని ఎస్ఐ భార్గవ్ గౌడ్ తెలిపారు.

## ఎటు చూసిన వరి కుప్పలు రైతులకు తప్పని తిప్పలు

**ఐకెపి కొనుగోలు కేంద్రంలో జాప్యం**



**రామారెడ్డి మే 08 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం ఈసన్నపల్లి గ్రామంలోని ఏర్పాటుచేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరుగాలం పండించిన వరి ధాన్యాన్ని ఆరబెట్టి కుప్పలుగా పోసి సుమారు 20 రోజులు దాటుతున్న తూకం వేయని వైనం. రైతులు రాత్రి అనక పగలు అనక కొనుగోలు కేంద్రంలో నరకయాతన పడుతున్నారు. ఓవైపు ఎండలు, మరోవైపు ఈదురుగాలు, ముందస్తుగా వర్షాలు కురుస్తాయని భయం, రైతుల కంట కన్నీరు కడుపు మంట ఈ సమస్యను త్వరగా తీర్చండి అంటూ రైతుల ఆవేదన. ముదురుతున్న ఎండలకు ఈ యొక్క కొనుగోలు కేంద్రంలో సమయానికి తూకం వేయక రైతులకు శాపం గా మారిన వైనం ధాన్యం రోజు రోజుకు తరుగు అయితున్న వైనం. కోసిన ధాన్యానికి హార్వెస్టర్ కు డబ్బులు చెల్లించడానికి అదేవిధంగా ట్రాక్టర్ కిరాయిలను చెల్లించాలని రైతులు ఆవేదన చెందుతున్నారు. రైతులు ఐకెపి సిబ్బందిని అడిగితే పట్టింపు లేకుండా సెంటర్ నిర్వాహకులు యదేచ్ఛగా వ్యవహరిస్తున్న వైనం. వారికి నచ్చిన టైంలో ఇష్టం వచ్చిన టైంలో రావడం పోవడం సెంటర్ ఇన్చార్జిని వివరణ కోరగా అందుబాటులో లేకపోవడం రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు.

**ఐకెపి ఎపిఎం పద్మావతి ని వివరణ కోరగా..!**

సెంటర్ లో తూకం విషయంలో జాప్యం జరగడం వాస్తవం కాకపోతే హమాలీల కొరత వలన జాప్యం జరగడం వాస్తవం ఉన్న కాస్త కొంతమంది హమాలీలతో తూకాలు వేయిస్తున్నాం. హమాలీలు కొడత వలన జాప్యం జరుగుతుందని త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని కాస్త రైతులు ఓపిక పట్టాలని అదేవిధంగా సెంటర్ నిర్వాహకులకు సహకరించాలని చరవాణి ద్వారా తెలిపారు.




# చరిత్రను ప్రశ్నిస్తున్న సంజయ్ దత్.. ‘ఆఖ్రీ సవాల్’ ట్రైలర్ విడుదల!

బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ప్రధాన పాత్రలో నటించిన ‘ఆఖ్రీ సవాల్’ మూవీ ట్రైలర్ తాజాగా విడుదలైంది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ అభిజీత్ మోహన్ వారంగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం, భారతదేశ చరిత్రలోని వివాదాస్పదా అంశాలపై రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. మహాత్మా గాంధీ హత్య వెనుక ఆరోపణలు, బాబ్రీ మసీదు కూల్చివేత, మరియు దేశంలో విధించిన ఎమర్జెన్సీ వంటి కీలక చారిత్రక ఘట్టాలను ఈ సినిమాలో ప్రశ్నించినట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ప్రొఫెసర్ గోపాల్ నద్కర్ణిగా సంజయ్ దత్ చాలా గంభీరమైన పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో అమిత్ సాధ్, సమీరా రెడ్డి, నీతూ చంద్ర మరియు త్రిధా చౌదరి కీలక పాత్రల్లో నటించారు. చాలా కాలం తర్వాత సమీరా రెడ్డి ఈ సినిమాతో వెండితెరకు రీ-ఎంట్రీ ఇస్తుండటం విశేషం. అంతేకాకుండా, ఈ సినిమా వినికిడి లోపం ఉన్న వారి కోసం ‘ఇండియన్ సైన్ లాంగ్వేజ్’ సపోర్ట్‌తో విడుదల కాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు.ఈ చిత్రం మే 15న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.

# తమన్ షేర్ చేసిన తారక్ లుక్ వైరల్.. ‘డ్రాగన్’ కోసమేనా ఈ మాస్ అవతార్?



టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానుల్లో ప్రస్తుతం ఒక ఫోటో భారీ చర్చకు దారితీసింది. ప్రముఖ సంగీత దర్శకుడు థమన్ తాజాగా తన సామాజిక మాధ్యమ ఖాతాలో పంచుకున్న తారక్ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. బ్లాక్ అండ్ వైట్‌లో కనిపించిన ఈ స్టైలిష్ చిత్రం అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫోటోలో తారక్ మరింత సన్నగా, స్టైలిష్‌గా కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. తడి జుట్టు , ప్రత్యేకమైన గడ్డం , నోట్లో టూత్‌పిక్‌తో కనిపించిన తారక్ అవతార్ అభిమానుల్లో భారీ క్రేజ్ తీసుకొచ్చింది. ఇది మాస్ లుక్‌కు కొత్త నిర్వచనం, తారక్ స్టైల్ మరో స్థాయిలో ఉంది అంటూ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ చిత్రం ‘డ్రాగన్’లోని లుక్ ఇదేనంటూ ఫ్యాన్స్ మధ్య చర్చ మొదలైంది. అయితే ఈ ఫోటో నిజంగా ఆ సినిమా లుక్‌కే సంబంధించినదా? లేదా అనేది ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. అయినప్పటికీ అభిమానులు మాత్రం ఇదే తారక్ కొత్త అవతార్ అంటూ సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. ఈ ఫోటోను పంచుకున్న తమన్‌కు అభిమానులు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నారు. దీంతో మరోసారి తారక్–తమన్ బాండింగ్ టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. వీరిద్దరి కాంబినేషన్‌కు ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు ఉంది. గతంలో బాద్ షా, రామయ్య వస్తావయ్యా, రభస, టెంపర్, అరవింద సమేత వంటి చిత్రాలకు తమన్ సంగీతం అందించారు. ముఖ్యంగా తారక్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా సంగీతాన్ని అందించడంలో తమన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ చిత్రాల పాటలు, నేపథ్య సంగీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తమన్ కూడా పలు సందర్భాల్లో తారక్‌పై తన అభిమానాన్ని బహిరంగంగా వ్యక్తం చేశారు. తారక్‌ను “అన్న” అని సంబోధిస్తూ ఆయనపై ఉన్న గౌరవాన్ని వెల్లడించారు. నటుడిగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా తారక్ ఎంతో గొప్ప మనసున్న వ్యక్తి అని పలుమార్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా అరవింద సమేత సినిమా సమయంలో జరిగిన సంఘటనను తమన్ తరచూ గుర్తుచేసుకుంటుంటారు. తండ్రి నందమూరి హరికృష్ణ మరణించిన తర్వాత కూడా షూటింగ్‌కు హాజరై తన వృత్తి పట్ల చూపిన నిబద్ధత తనను ఎంతో కదిలించిందని ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.




# నా ఎక్స్ బాయ్ ఫ్రెండ్స్ అందరిని చచ్చేంతవరకు లవ్ చేస్తూనే ఉంటా

యాంకర్ విష్ణుప్రియ ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ సబ్‌స్క్రిప్షన్ పెట్టి ఎక్స్ క్లూజివ్ కంటెంట్ అందిస్తా అంటూ తెగ హడావిడి చేసింది. దాంతో వార్తల్లో నిలిచింది. కాగా గతంలో విష్ణుప్రియ ఇచ్చిన ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత, వృత్తి జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. యాంకర్ విష్ణుప్రియ ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ సబ్‌స్క్రిప్షన్ పెట్టి ఎక్స్ క్లూజివ్ కంటెంట్ అందిస్తా అంటూ తెగ హడావిడి చేసింది. దాంతో వార్తల్లో నిలిచింది. కాగా గతంలో విష్ణుప్రియ ఇచ్చిన ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత, వృత్తి జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను అభిమానులతో పంచుకుంది. తన జీవితంలో సీక్రెట్స్ కు ప్రాధాన్యత ఇస్తానని, కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే ఆధ్యాత్మిక విషయాలపై దృష్టి సారిస్తానని తెలిపింది. మాజీ ప్రియులతో సంబంధాలపై విష్ణుప్రియ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. బ్రేకప్ అయిన తర్వాత కూడా తన మాజీ బాయ్ ఫ్రెండ్స్ తో కాంటాక్ట్ లోనే ఉన్నానని, వారిని చనిపోయే వరకు ప్రేమిస్తూనే ఉంటానని తెలిపారు. ఒకరితో బంధం తెగిపోయినంత మాత్రాన ద్వేషించాల్సిన అవసరం లేదని విష్ణుప్రియ తెలిపింది. బిగ్ బాస్ షో గురించి అడిగినప్పుడు, తెలుగు బిగ్ బాస్‌కు వెళ్లడానికి తాను సిద్ధంగా లేనని, అయితే హిందీ బిగ్ బాస్ అయితే కోట్లు సంపాదించవచ్చు కాబట్టి వెళ్లవచ్చని సరదాగా తెలిపింది. కానీ ఆమె ఆతర్వాత బిగ్ బాస్ షోలో పాల్గొంది. మొదట్లో బిగ్ బాస్ ఇష్టం లేకపోయినప్పటికీ, ఇప్పుడు అది మానసికంగా సవాలు చేసే షో అని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. తన మొట్టమొదటి ముద్దు 17 ఏళ్ల వయసులో కెమెరా ముందు జరిగిందని విష్ణుప్రియ తెలిపింది. సహనటులతో పనిచేస్తున్నప్పుడు ఎప్పుడూ అలాంటి భావనలు కలగలేదని తెలిపింది. క్రీడలతో తనకున్న బలమైన అనుబంధాన్ని విష్ణుప్రియ పంచుకున్నారు. చిన్నప్పటి నుంచి తాను క్రీడాకారిణిని అని, జాతీయ స్థాయి డిస్క్ త్రో క్రీడలకు ఎంపికైనా తల్లి అనుమతించలేదని తెలిపారు. జిల్లా స్థాయి, సౌత్ జోనల్ స్థాయిలో గోల్డ్ మెడలిస్ట్ అనితెలిపింది. క్రీడలు నేర్చుకోవడం వల్ల మెదడుకు కొత్త న్యూరాన్లు ఉత్పత్తి అవుతాయని, అది మెదడును యవ్వనంగా ఉంచుతుందని సైన్స్ పరంగా తెలిపింది. తన కెరీర్‌లో తాను చేసిన పనిపట్ల ఎప్పుడూ సంతృప్తి చెందలేదని, తన విజయం కేవలం అదృష్టం వల్లే అని భావిస్తానని విష్ణుప్రియ తెలిపింది. దర్శకుడు సుకుమార్ నుంచి పుష్ప పాట తర్వాత పొందిన ప్రశంసలు తనకెంతో ప్రత్యేకమని, ఆయన తన పనిని గమనిస్తున్నారని తెలిసి ఆశ్చర్యపోయానని అన్నారు. అఖిల్ అక్కినేని అంటే తనకు పిచ్చి అని, ఆయనతో కలిసి కనీసం ఒక స్పెషల్ సాంగ్ అయినా చేయాలని తన కోరికను వ్యక్తం చేశారు. శ్రీముఖి గురించి మాట్లాడుతూ, ఆమె పట్ల తనకెప్పుడూ ప్రేమనే ఉంటుందని, ఆమె అబ్బాయి అయి ఉంటే పెళ్లి చేసుకునేదాన్ని అని అన్నారు. పరిశ్రమలో పోటీని తాను నమ్మనని, ప్రతి వ్యక్తి ఒక ప్రత్యేకమైన పుష్పం లాంటివాడని, ఎవరితోనూ ఎవరినీ పోల్చలేమని చెప్పింది. నెగటివ్ కామెంట్స్ తనను బాధించవని, కానీ మార్ఫింగ్ వీడియోలు మాత్రం చాలా ఆందోళన కలిగించాయని విష్ణుప్రియ తెలిపింది.

# నా ఫేవరెట్ హీరో ఆయనే.. అందులో దాపరికాలు లేవ్..



నటుడు అజయ్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన సినీ ప్రస్థానం, అభిమాన నటులు, ప్రస్తుత పరిశ్రమ వాతావరణం, అలాగే తన భవిష్యత్ లక్ష్యాల గురించి వివరంగా మాట్లాడారు. ఈ సంభాషణలో అజయ్ తన వ్యక్తిగత, వృత్తిపరమైన దృక్కోణాలను వెల్లడించారు. తెలుగు సినీ పరిశ్రమలోకి కొత్త తరం దర్శకులు అడుగుపెట్టడంపై అజయ్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. వివేక్ ఆత్రేయ, రితేష్ రానా, ఎస్. జైన్, స్వాని, సాయి మార్తాండ్, జగదీష్ వంటి సుమారు ఏడెనిమిది మంది కొత్త డైరెక్టర్లు ఉన్నారని, వారే పరిశ్రమ భవిష్యత్ అని పేర్కొన్నారు. ఈ యువ దర్శకులు తన చిన్నతనంలో తాను నటించిన సినిమాలు చూసి పెరిగినవారని, వారు ఇప్పుడు దర్శకులుగా మారడాన్ని చూస్తుంటే, తాను పరిశ్రమలో ఒక సీనియర్‌గా అనిపిస్తుందని సరదాగా పంచుకున్నారు. అజయ్ తన అభిమాన హీరో గురించి మాట్లాడుతూ, నందమూరి బాలకృష్ణ తన అత్యంత ఇష్టమైన నటుడు అని వెల్లడించారు. చిన్నతనంలో కృష్ణ , ఆ తరువాత చిరంజీవి తన అభిమాన నటులుగా ఉన్నప్పటికీ, తాను పరిశ్రమలోకి వచ్చాక బాలకృష్ణ గారు తన అభిమానాన్ని చూరగొన్నారని తెలిపారు.



# బాక్సాఫీస్ వద్ద ‘ధురంధర్ 2’ సునామీ.. 50 రోజుల్లో సృష్టించిన రికార్డులు ఇవే!

రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ‘ధురంధర్ 2: ది రివెంజ్’ బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రం విజయవంతంగా 50 రోజులు పూర్తి చేసుకుని భారతీయ సినిమా చరిత్రలో కళ్లు చెదిరే రికార్డులను నెలకొల్పింది. మార్చి 19న విడుదలైన ఈ స్పై థ్రిల్లర్, ఏడు వారాలు గడిచినా ఇంకా థియేటర్లలో బలంగా కొనసాగుతోంది. అయితే ఈ సినిమా ఇప్పటివరకు రూ.1791 కోట్ల వసూళ్లను సాధించడంతో పాటు పలు రికార్డులను నమోదు చేసింది. అయితే ఆ రికార్డులు ఏంటి అనేది చూసుకుంటే. బాహుబలి 2 రికార్డ్ బ్రేక్: ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ సినిమాల జాబితాలో ‘బాహుబలి 2స (రూ.1,788 కోట్లు) రికార్డును అధిగమించి, ‘దంగల్’ తర్వాత రెండవ స్థానాన్ని కైవసం చేసుకుంది. రూ. 1000 కోట్ల క్లబ్: భారతదేశంలో రూ.1,000 కోట్ల నెట్ కలెక్షన్ సాధించిన తొలి హిందీ సినిమాగా ధురంధర్ 2 చరిత్ర సృష్టించింది. అలాగే కేవలం 6 రోజుల్లోనే రూ.500 కోట్లు, మొదటి వారంలోనే రూ.1,000 కోట్ల వరల్డ్‌వైడ్ గ్రాస్‌ను అందుకున్న ఏకైక హిందీ చిత్రంగా రికార్డును నెలకొల్పింది. ఆదిత్య ధర్ అద్భుతమైన టేకింగ్, రణ్‌వీర్ సింగ్ పవర్‌ఫుల్ యాక్షన్, మరియు సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ వంటి స్టార్ కాస్ట్ ఈ సినిమా విజయానికి ప్రధాన కారణంగా నిలిచాయి.

# హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంపికైన తెలుగు చిత్రం ’23’




ప్రముఖ టాలీవుడ్ దర్శకుడు రాజ్ రాచకొండ తెరకెక్కించిన సామాజిక చిత్రం 23 మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక ‘హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026’కు ఈ చిత్రం అధికారికంగా ఎంపికైంది. గతంలో ‘మల్లేశం’, ‘8 ఏఎం మెట్రో’ వంటి సామజిక చిత్రాలను రూపొందించిన రాజ్ రాచకొండ, ఈసారి వాస్తవ సంఘటనల ఆధారంగా ఒక బలమైన కథతో ప్రేక్షకులను పలకరించనున్నారు. ముఖ్యంగా 1991 చుండూరు ఊచకోత, 1993 చిలకలూరిపేట బస్సు దహనం మరియు 1997 జూబ్లీహిల్స్ బాంబు పేలుళ్లు వంటి యదార్థ సంఘటనల సమాహారంగా ఈ సినిమా రూపొందింది. సామాజిక అశాంతి, కుల వివక్ష మరియు న్యాయ వ్యవస్థలోని లోపాలను చర్చిస్తూనే, ఒక సున్నితమైన ప్రేమకథను ఇందులో చూపించారు. ఇప్పటికే ఈ చిత్రం ప్రతిష్టాత్మక ‘గద్దర్ స్పెషల్ జ్యూరీ అవార్డు’ను కైవసం చేసుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రంలో తేజ, తన్మయి, పావన్ రమేష్ మరియు ఝాన్సీ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమా స్క్రీనింగ్ మే 22, 2026న సాయంత్రం 4:00 గంటలకు న్యూఢిల్లీలోని స్టెయిన్ ఆడిటోరియంలో జరగనుంది. ఈ ప్రదర్శనకు ప్రవేశం ఉచితం అయినప్పటికీ, ఆసక్తి గల వారు ఇండియా హ్యాబిటాట్ సెంటర్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని చిత్రబృందం తెలిపింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967